# కామెంట్ చేసే ముందు మీ ఇంట్లో తల్లి, కూతురు ఉంటారని గుర్తుంచుకోండి

## : రేణు దేశాయ్



టాలీవుడ్ నటి రేణు దేశాయ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నుంచి విడిపోయిన అనంతరం తనకంటూ సొంత గుర్తింపు తెచ్చుకుంది. ఇక చాలా రోజులుగా సినిమాలకు దూరంగా ఉన్న ఈ భామ సోషల్ మీడియాలో తన అభిరుచులను పంచుకుంటుంది. అయితే ఈ భామ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్ట్ పెట్టిన పవన్ అభిమానులు కామెంట్లు పెడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే నా పర్సనల్ లైఫ్‌లోకి పవన్ కళ్యాణ్‌ను తీసుకురాకండి అని రేణు దేశాయ్ ఎన్ని సార్లు వేడుకున్న పవన్ అభిమానులు మాత్రం రేణు ఎలాంటి పోస్ట్ పెట్టిన ఆ పోస్ట్ కింద కామెంట్స్ పెడుతునే ఉన్నారు. ఇప్పటికే చాలా సార్లు వారికి స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇచ్చింది. ఇదిలావుంటే తాజాగా మరోసారి తన బాధను పంచుకుంది రేణుక.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల తన భార్య లెజినోవాతో పాటు, పిల్లలు అకీరానందన్, ఆద్యతో సరదగా ఒక ఫొటో దిగగా ఈ ఫొటో వైరల్ అయింది. అయితే ఈ ఫొటోను ఉపయోగించి కొందరు మీమర్స్ రేణుదేశాయ్‌ను అవమానించేలా మీమ్స్ రూపొందించారు. తాజాగా వీటిపై ఎమోషనల్ పోస్ట్ పెట్టింది.రేణు స్పందిస్తూ.. కొందరిని చూస్తుంటే అసహ్యం వేస్తుంది. ఈ ఫొటోను నేను ఎలా క్రాప్ చేసి పోస్ట్ చేస్తానని ఆవేదన వ్యక్తం చేసింది. మీకూ ఒక ఫ్యామిలీ ఉందని గుర్తుంచుకొండి. తన తల్లిని ఎగతాళి చేస్తున్న పోస్టులను చూసి నా కూతురు విపరీతంగా ఏడ్చింది. సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు కుటుంబ సభ్యులపై కామెంట్స్ చేసే ముందు మీకూ ఇంట్లో తల్లి, అక్కాచెల్లెళ్లు, కూతుర్లు ఉంటారని గుర్తుంచుకోండి. ఇలాంటి వ్యక్తులను చూస్తుంటే అసహ్యం వేస్తుంది. ఇలాంటి మీమ్ పేజీలు నిర్వహించేవారు భయంకరమైన వ్యక్తులు. ఈ రోజు నా కుమార్తె ఎంతో బాధ అనుభవించింది. ఆమె కన్నీళ్లు కర్మ రూపంలో మిమ్మల్ని వెంటాడుతాయి. పొలినా, మార్క్(లెజినోవా పిల్లలు) సైతం ఇలాంటి విచక్షణ లేని కామెంట్లు, మీమ్స్‌తో ప్రభావితం అవుతారు. ఈ పోస్టు చేయడానికి వందలసార్లు ఆలోచించాను.



# నిఖిల్ స్వయంభు టీం ఇప్పుడెక్కడుందో తెలుసా..?

కొత్తదనంతో కూడిన కంటెంట్‌తో సినిమాలు చేసే హీరోల్లో టాప్‌లో ఉంటాడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ ఈ యంగ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా సినిమా స్వయంభు వస్తోన్న ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన స్వయంభు ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది.చాలా రోజుల తర్వాత షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం మారెడుమిల్లి ఫారెస్ట్ ఏరియాలో షూటింగ్ కొనసాగుతోంది. నిఖిల్‌తోపాటు ఇతర నటీనటులపై వచ్చే కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ కూడా ఈ షెడ్యూ ల్‌లో షూట్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. విజువల్‌గా అద్భుతమైన అను భూతి కలిగించేలా మనోజ్ పరమహంస సిని మాటోగ్రఫీ ఉండబోతుండగా.. రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తున్నాయి.స్వయంభు చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు.



స్వయంభు పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్.. కాగా కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నాడు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నాడు.

# మట్కా కోసం వింటేజ్ వైజాగ్..


## వరుణ్ తేజ్ టీం గ్లింప్స్ వీడియో



టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ మట్కా పలాస 1978 ఫేం కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. 175 రోజుల తర్వాత కొత్త ఎనర్జీ, ఆశలతో జీవితానికి మట్కా రెట్రో మ్యాజిక్ అందించేందుకు సెట్స్‌లోకి తిరిగొచ్చాం.. అంటూ వరుణ్ తేజ్ ఇటీవలే వింటేజ్ టెలిఫోన్‌ను చేతులో పట్టుకున్న ఫొటోతో సినిమా అప్‌డేట్ అందించాడని తెలిసిందే.తాజాగా మేకర్స్ మరో వార్తను మూవీ లవర్స్‌తో షేర్ చేసుకున్నారు. ప్రస్తుతం రామోజీఫిలిం సిటీలో మట్కా మూడో షెడ్యూల్ కొనసాగుతోంది. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాల చిత్రీకరణ కోసం ఆర్‌ఎఫ్‌సీలో ప్రొడక్షన్ టీం 1980 బ్యాక్‌డ్రాప్ వైజాగ్ లొకేషన్స్‌ను రీక్రియేట్ చేసినట్టు తెలియజేస్తూ మేకర్స్ స్పెషల్ గ్లింప్స్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.ఈచిత్రాన్ని వైరా ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే లాంఛ్ చేసిన మట్కా టైటిల్ టీజర్ సినిమాపై అంచనాలు పెంచుతూ సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో సాగే కథతో వరుణ్ తేజ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రాబోతుంది మట్కా. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ కథానుగుణంగా నాలుగు డిఫరెంట్ గెటప్స్‌లోకనిపించబోతున్నాడట. బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ నోరాఫతేహి మట్కాలో మరో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.


# కీర్తిసురేశ్ హిందీ సినిమా బేబీజాన్ రిలీజ్ డేట్ ఫైనల్

నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తిసురేశ్ ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ బేబీ జాన్ నటిస్తుందని తెలిసిందే. కీర్తిసురేశ్ ఈ మూవీలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. బేబీజాన్ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త లుక్ విడు దల చేశారు మేకర్స్. వరుణ్ ధవన్ గుండాలతో తలపడేందుకు రెడీ అవుతున్నాడని తాజా లుక్ చెబుతోంది. బేబీ జాన్ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది.కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందంటూ ఓ వార్త సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ



సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మి స్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. కీర్తి సురేశ్ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.

# జుహూ బీచ్‌లో ధనుష్ కుబేర టీం.. తాజా షూటింగ్ అప్‌డేట్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి కుబేర టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల దర్శకత్వం వహి స్తున్నాడు. 51గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోండగా.. అక్కినేని నాగార్జున కో రోల్ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన విజువల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.

కొన్ని రోజులుగా ధనుష్ అండ్ నాగార్జున, రష్మిక టీం ముంబై షెడ్యూల్‌లో పాల్గొంది. జుహూ బీచ్‌లో ధనుష్‌పై వచ్చే సన్నివేశాలను చిత్ర యూనిట్ పూర్తి చేసింది. దీనికి సంబంధించిన విజువల్స్ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఇక షూటింగ్ పూర్తయ్యాక ముంబై ఎయిర్‌పోర్టు నుంచి తిరిగొస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా కొన్ని రోజుల క్రితం ముంబైలో భారీ షెడ్యూల్‌లో ధనుష్, రష్మిక మందన్నాపై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించగా.. ఇటీవలే హైదరాబాద్‌లో ధనుష్, అక్కినేని నాగార్జున మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించినట్టు ఇన్‌సైడ్ టాక్.ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అనే క్యాప్షన్‌తో చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ కుబేర ఫస్ట్ లుక్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్ మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సోష ల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న కుబేర ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ధనుష్ మరోవైపు స్వీయ దర్శకత్వంలో రాయన్‌లో కూడా నటిస్తున్నాడు.

# తాను క్షమాపణలు చెప్పిన అభిమానిని కలిసిన నాగార్జున..

## వీడియో వైరల్




టాలీవుడ్ సీనియర్ హీరో కింగ్ నాగార్జున ఇటీవల ఓ అభిమానికి క్షమాపణ చెప్పిన విషయం తెలిసిందే. హీరో నాగార్జున ప్రస్తుతం 'కుబేర' అనే మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్‌లో భాగంగా నాగార్జున ముంబయి ఎయిర్‌పోర్ట్ నుంచి బయటికి వస్తుండగా అనుకోని ఘటన జరిగింది. ఎయిర్‌పోర్ట్‌లో నాగార్జునతో పాటు ధనుష్ నడుచుకుంటూ వస్తుండగా.. అక్కడే షాపులో పనిచేస్తున్న ఓ అభిమాని నాగ్‌ను కలిసేందుకు ముందుకు వచ్చాడు. దీంతో ఆ అభిమాని వికలాంగుడు అని కూడా చూడకుండా సెక్యూరిటీ గార్డ్ అతడిని గట్టిగా పక్కకు తోసేశాడు. కిందపడబోయిన అతడు తమాయించుకుని నిలబడ్డాడు. ఇక దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయింది.దీంతో మానవత్వం ఏమైపోయింది అంటూ నెటిజన్లు నాగార్జునను విమర్శించారు. అయితే ఈ వివాదం నాగ్ దృష్టికి కూడా వెళ్లింది. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా క్షమాపణలు చెప్పాడు. ఇలాంటిది జరగకుండా ఉండాల్సింది. ఆ వ్యక్తికి నేను క్షమాపణలు చెబుతున్నాను. ఇలాంటివి మళ్లీ జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటాను అంటూ నాగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఇదిలావుంటే తాజాగా కిందపడిన అభిమానిని నాగార్జున కలుసు కున్నాడు. ముంబయి ఎయిర్‌పోర్ట్ నుంచి హైదరాబాద్ వస్తుండగా అతడిని కలుసుకున్నాడు. ఇక నాగార్జునను కలిసిన ఆనందంలో అతడికి బోకే గిఫ్ట్‌గా ఇచ్చాడు ఆ అభిమాని.

# ఆయుష్మాన్ ఖురానాతో రొమాన్స్ చేయనున్న రష్మిక మందన్నా?



టాలీవుడ్‌లో ప్రస్తుతం స్టార్ హీరోయిన్ ఎవరంటే వెంటనే గుర్తొచ్చేది రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ నేషనల్ క్రష్ అల్లు అర్జున్ 'పుష్ప 2: ది రూల్' సినిమాతో పాటు 'రెయిన్ బో', 'ది గర్ల్ ఫ్రెండ్', 'చావా' వంటి సినిమాలతో దూసుకుపోతుంది. అయితే తాజాగా ఈ భామ మరో కొత్త ప్రాజెక్టుకు గ్రీన్?సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా ఆమె బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానాతో నటించేందుకు రెడీ అయినట్లు సమాచారం.బాలీవుడ్ స్టార్ నిర్మాత దినేష్ విజన్ 'స్త్రీ', 'భేడియా', 'ముంజ్యా' లాంటి చిత్రాలతో మంచి విజయాలను అందుకున్నాడు. అయితే తాజాగా దినేష్ తాజాగా ఆయుష్మాన్ ఖురానాతో ఒక సినిమా చేయబోతున్నాడు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇప్పటికే ఆయుష్మాన్ ఖురానాతో చర్చలు జరుపగా ఆయుష్మాన్ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు ఆదిత్య సత్పోదర్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈ సినిమాకు 'వాంపైర్స్ ఆఫ్ విజయ్‌నగర్' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఇక ఈ సినిమా కోసమే కథానాయికగా రష్మిక మందన్నా తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com